క్లుప్తంగా

మర్యాదపూర్వకంగా..



మిథున్‌రెడ్డిని కలిసిన ముద్దాల అను

రాజమహేంద్రవరం రూరల్: వైఎస్సార్ సీపీ ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని శనివారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల తిరుపతిరావు(అను) మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట భూదాన్ కార్పొరేషన్ చైర్మన్ తాడి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి లింగం రవి ఉన్నారు.

కళాఉత్సవ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



పురస్కారాలు అందుకుంటున్న విద్యార్థులు

కడియం: రాష్ట్రస్థాయి కళాఉత్సవ్ పోటీల్లో కడియం విద్యార్థులు ప్రతిభ చూపారని తెలుగు ఉపాధ్యాయుడు గొల్లపల్లి సత్యనారాయణ తెలిపారు. విజయవాడ మురళి రిసార్ట్స్‌లో జరిగిన పోటీలలో జిల్లా నుంచి జె.భాను ప్రకాష్ జానపద నృత్యాల విభాగంలో తృతీయ స్థానం సాధించాడన్నారు. బాలికల విభాగంలో ఏకపాత్రాభినయం అంశంలో వెలుగుబంటి పవిత్రకు నాలుగో స్థానం లభించిందన్నారు. ఈ విద్యార్థులను రాష్ట్ర సర్వ శిక్ష అభియాన్ డైరెక్టర్ శ్రీనివాస్, ఎస్‌ఈసీఆర్‌టీ డైరెక్టర్ ప్రతాపరెడ్డి సత్కరించారన్నారు. వారికి తర్ఫీదు నిచ్చిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గొల్లపల్లి సత్యనారాయణను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కడియపులంకలో క్రిస్మస్ ప్రార్థనలు

కడియం: కడియపులంకలోని రారాజు మందిరంలో సంఘ కాపరి సీహెచ్ రత్నదీప్ ఆధ్వర్యంలో బైబిల్ మిషన్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య వర్తమానికులుగా బైబిలు మిషను ప్రధాన కేంద్రం గుంటూరు దైవయాజకులు డి.రత్నరాజు, దేవసహాయం, పాస్టర్ విజయరాజు విచ్చేసి, క్రిస్మస్ సందేశాలు అందించారు. అనంతరం రత్నదీప్, శ్రీవల్లి, సంఘ విశ్వాసులు క్రిస్మస్ విందు ఏర్పాటు చేశారు.


ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సాబ్జీ సంస్మరణ సభ



సంస్మరణ సభలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

కంబాలచెరువు: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ సంస్మరణ సభ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, యూటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ఎస్‌కేవీటీ పాఠశాలలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి యూటీఎఫ్, ప్రజా సంఘాలు, సీఐటీయూ నాయకులు పుష్పాంజలి ఘటించారు. సంతాప సభకు అధ్యక్షత వహించిన యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్ మాట్లాడుతూ షేక్ సాబ్జీ మృతి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల లోకానికి తీరని లోటు అన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి, సీఐటీయూ నాయకుడు టి.అరుణ్, బాలోత్సవం నిర్వాహకులు తులసి, ప్రధాన కార్యదర్శి ఏ.షరీఫ్ తదితరులు సాబ్జీ సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు ఎం.విజయ గౌరీ, ఐ.రాంబాబు, రూపస్ రావు, శ్రీమణి, ఎస్.రవిబాబు, ఎం.రమేష్ బాబు, దయానిధి, ఎం.శ్రీనివాసరావు, ప్రకాష్ రావు పాల్గొన్నారు.

పీఎంపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా రహమాన్ ఖాన్



ధవళేశ్వరం: పీఎంపీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ధవళేశ్వరానికి చెందిన అబ్దుల్ రహమాన్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు బళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన అబ్దుల్ రహమాన్ ఖాన్‌ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు, జిల్లా కార్యదర్శి పి.దేవానందం, జిల్లా కోశాధికారి పి.చిన్ని, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య షష్ఠికి సర్వం సిద్ధం

- ఆలయాల్లో పూర్తయిన ఏర్పాట్లు
- భక్తుల కోసం ప్రత్యేక వసతులు



కోరుకొండ రోడ్డులోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం

సీటీఆర్ఐ: వల్లీ దేవసేన సమేత సంతాన సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి మహోత్సవాలకు రంగం సిద్ధమైంది. స్థానిక కోరుకొండ రోడ్డులోని ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. వందేళ్ల పైబడి చరిత్ర కలిగిన ఈ దేవాలయంలో స్వామి వారు నాగబంధ శివలింగంతో కూడి ఉంటారు. సుబ్రహ్మణ్యేశ్వరుడు ప్రధాన ఆలయం కలిగిన దేవాలయం నగరంలో ఇదొక్కటే కావడం విశేషం. ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయశాఖ, ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశాయి. ఆదివారం రాత్రి 8.05 గంటలకు స్వామి వారికి కల్యాణం నిర్వహిస్తారు. అనంతరం అర్ధరాత్రి ఒంటి గంటలకు అభిషేకాలు జరుగుతాయి. సోమవారం తెల్లవారుజాము 4 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతి ఇస్తారు. గోదావరి గట్టున గల శృంగేరి జగద్గురు శారద మఠం – శంకర పీఠంలో అష్ట నాగదేవత సహిత, శ్రీవల్లీ దేవసేన సంతాన సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం భూగర్భంలో స్వామివారిని ప్రతిష్ఠించారు. ఈ స్వామిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో శంకరమఠానికి విచ్చేస్తారు. గాయత్రీ అక్షర పీఠంలో కొలువుతీరిన సుబ్రహ్మణ్యస్వామికి విశేష పూజలు నిర్వహిస్తారు.



నాగబంధ శివలింగాకార సుబ్రహ్మణ్యస్వామి



సంతాన సుబ్రహ్మణ్యస్వామి

స్వామి అనుగ్రహంతో వంశాభివృద్ధి



సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహం ఉంటే వంశాభివృద్ధి చెందుతుంది. సంతానం లేని వారికి సంతానం కలుగుతుంది. ఎవరి జాతకంలోనైనా నాగ, కాలసర్ప దోషాలు, ఆర్థిక బాధలు, రుణబాధలు ఉంటే తొలుగుతాయి. షష్ఠి రోజు సంతాన లేని భార్య భర్తలు స్వామికి పూలు సమర్పించడం వల్ల వారికి సంతానం కలుగుతుందని నమ్మకం.

– బ్రహ్మశ్రీ వెలవలపల్లి తాతయ్య శాస్త్రి, శ్రీశృంగేరి జగద్గురు మహాసంస్థానం ప్రధాన అర్చకుడు

ముగిసిన యాగ మహోత్సవాలు



యాగ మహోత్సవాలలో పాల్గొన్న ఎంపీ భరత్‌రామ్ దంపతులు, మార్గాని నాగేశ్వరరావు దంపతులు

రాజమహేంద్రవరం రూరల్: వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో నాలుగు రోజులు నిర్వహించిన యాగ మహోత్సవాలు శనివారం దిగ్విజయంగా ముగిశాయి. ఎంపీ మార్గాని భరత్ రామ్, మోనా దంపతులు యాగకర్తలుగా లక్ష్మీగణపతి పూర్వక నవచండీ రుద్రసహిత నవగ్రహ సుబ్రహ్మణ్య మన్యుపాశుపత యాగ మహోత్సవాన్ని వేద పండితుడు కృష్ణశర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. నగర వాసులతో పాటు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తరలివచ్చి తిలకించారు. ముగింపు రోజైన శనివారం శక్తి పంచాయతన పూజలు, మహా సౌరసహిత అరుణ హోమం, కల్యాణాలను ఎంపీ దంపతులు నిర్వహించారు. అనంతరం వేద పండితులను ఘనంగా సత్కరించారు.

విశ్వనగరంగా రాజమహేంద్రవరం

ఎంపీ భరత్ రామ్ విలేకరులతో మాట్లాడుతూ లోక కల్యాణార్థం, రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలనే సంకల్పంతో నాలుగు రోజుల పాటు ఈ యాగ మహోత్సవాలను నిర్వహించామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరింత సుపరిపాలన అందించేందుకు ఆ భగవంతుని పరిపూర్ణ ఆశీస్సులు అందజేయాలని సకల దేవతలను ప్రార్థించినట్టు తెలిపారు. తాను పుట్టి, పెరిగిన రాజమహేంద్రవరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దాలన్నదే నిరంతర తపన అన్నారు. రాజమహేంద్రవరం విమానాశ్రయంలో టెర్మినల్ బిల్డింగ్ విస్తరణకు మొన్ననే కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా శంకుస్థాపన చేశారని, అలాగే మోరంపూడి ఎఫ్‌ఓబీ, రైల్వే స్టేషన్‌లో 4, 5 ప్లాట్‌ఫాంల విస్తరణ పూర్తయ్యాయని, తూర్పు రైల్వే స్టేషను వైపు 6వ ప్లాట్‌ఫాం పనులు త్వరలో జరుగుతాయన్నారు. గోదావరిపై మరొక వంతెన కావాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని కోరానని, వారు సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. గోదావరి బండ్‌ను హైదరాబాద్ ట్యాంక్‌బండ్ మాదిరిగా అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరయ్యాయన్నారు.

రోడ్లను ఆక్రమిస్తే సహించేది లేదు

- ఎంపీ భరత్ రామ్
- 44వ డివిజన్‌లో గుడ్ మార్నింగ్



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎంపీ భరత్ రామ్

రాజమహేంద్రవరం సిటీ: రోడ్లను ఆక్రమిస్తే సహించేది లేదని ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి వాటిపై తక్షణమే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని నగర పాలక సంస్థ ప్రణాళిక విభాగం అధికారులకు ఆదేశించారు. స్థానిక 44వ డివిజన్‌లో శనివారం ఆయన గుడ్ మార్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. రాజా థియేటర్ సమీపంలోని వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి రావిచెట్టు వీధి, పీఅండ్‌టీ కాలనీ ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజా థియేటర్ సమీపంలో ఒక రోడ్డును కబ్జా చేయడాన్ని ఆ ప్రాంత వాసులు ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. 30 ఏళ్లుగా ఈ సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు కబ్జా కారణంగా డ్రైనేజీ మూసుకుపోయి మురుగు నీరు ముందుకు వెళ్లడం లేదన్నారు. స్పందించిన ఎంపీ తక్షణమే అధికారులకు ఫోన్ చేసి ఈ సమస్యపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక ఇమ్మన్నారు. అనంతరం వృద్ధులతో మాట్లాడుతూ వచ్చే జనవరి నుంచి పెన్షన్ మరో రూ.250 పెరుగుతోందని, మొత్తం రూ.3 వేలు ఇవ్వబోతున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పరంగా ఎటువంటి సహకారం కావాలన్నా చేస్తానని చిరు వ్యాపారులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, క్లస్టర్ ప్రెసిడెంట్ మజ్జి అప్పారావు, పార్టీ నాయకులు బూరాడ కృష్ణ మాధవి, నక్కా శ్రీనగేష్, కొమ్ము జిగ్గరు, ఎంహెచ్‌ఓ వినూత్న, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం



కమిటీ సభ్యులతో కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్

కడియం: వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో పార్టీ విభాగాలకు పలువురిని నియమించినట్టు రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్, కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగాయన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు, జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్ర స్టాలిన్, మండల జేసీఎస్ కన్వీనర్ తాడాల చక్రవర్తి, రాజమండ్రి రూరల్ జేసీఎస్ కన్వీనర్ తాటికొండ విష్ణుమూర్తితో కలిసి వివరాలను వెల్లడించారు. ప్రతి విభాగానికి ఒకరిని అధ్యక్షుడిగా, ఇద్దరిని ఉపాధ్యక్షులుగా, నలుగురిని ప్రధాన కార్యదర్శులుగా, 8 మందిని సంయుక్త కార్యదర్శులుగా నియమించామన్నారు.

మండల కమిటీల అధ్యక్షులు వీరే..

కడియం మండల కమిటీ అధ్యక్షుడిగా యాదల సతీష్ చంద్ర స్టాలిన్, యువజన విభాగం అధ్యక్షుడిగా రత్నం శ్రీకృష్ణ, మహిళా విభాగం అధ్యక్షులుగా ఊటుకూరి శైలజ, రైతు విభాగం అధ్యక్షుడిగా ఉద్దండ సత్యనారాయణ, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా బట్టు చిన్ని, ఎస్టీసెల్ విభాగం అధ్యక్షుడిగా మన్నుపాటి కృష్ణ, ప్రచార విభాగం అధ్యక్షుడిగా ఎల్లె వీర్రాజు, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడిగా తోకల శ్రీనివాసరావు, సేవాదళ్ విభాగం అధ్యక్షుడిగా సాపిరెడ్డి కామేష్, చేనేత విభాగం అధ్యక్షులుగా పిచ్చుక బసవరాజు, మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా సర్కార్ బాషా నియమితులయ్యారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రకాశం నగర్: చెల్లుబోయిన మూర్తి క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీ సెర్మనీ ఫర్ దివాళీ ప్రీమియర్ లీగ్ పేరుతో ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు శనివారం ఆర్ట్స్ కళాశాల మైదానంలో బహుమతుల ప్రదానం చేశారు. చైతు ఫ్రెండ్స్ సర్కిల్, నాగార్జున క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో అవ్వారి ఉమా శంకర్, పట్నాల నాగార్జున ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, అనంతపురం జిల్లా డీఎస్పీ కొక్కిరి పృథ్వీతేజ, విశ్రాంత డీఎస్పీ నామగిరి బాబ్జీ, రాక్‌స్టార్ ఫుట్‌బాల్ క్లబ్ అధ్యక్షుడు చెల్లుబోయిన సూర్యనారాయణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విన్నర్‌గా నిలిచిన రాజా రాయల్స్‌కు, రన్నర్ సీఎస్‌కే లెవెన్స్, మూడో స్థానంలో నిలిచిన వాసు వారియర్స్‌కు, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా సతీష్, బెస్ట్ బౌలర్‌గా ఓబుల్ రెడ్డి, మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా రాజశేఖర్‌కు బహుమతులు అందజేశారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి



పోసికుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

ధవళేశ్వరం: దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కృషి చేస్తున్నారని, ఆయనను సీఎంగా మళ్లీ గెలిపించుకుందామని వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసికుమార్ అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద శనివారం జరిగిన దివ్యాంగుల సమ్మేళనంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బందెల కిరణ్‌రాజు, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగిరెడ్డి పాల్గొన్నారు.

బాక్సింగ్ విజేత ప్రజ్ఞకు సన్మానం



నల్లా ప్రజ్ఞను సత్కరిస్తున్న చందన నాగేశ్వర్

రాజమహేంద్రవరం రూరల్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ అండర్–17 విభాగంలో బొమ్మూరు జీపీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని నల్లా ప్రజ్ఞ బంగారు పతకం సాధించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రజ్ఞను వైఎస్సార్ సీపీ రూరల్ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, పార్టీ రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ సత్కరించారు. బాక్సింగ్‌లో ఉన్నతస్థాయికి ఎదిగి దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బొమ్మూరు సచివాలయ కన్వీనర్లు సద్గుణ రామారెడ్డి, మత్సేటి శివ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెయ్యల రాజేష్, దుళ్ల సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఉప సర్పంచ్ తోకల శ్రీనివాస్, బాబీ పాల్గొన్నారు.

నేటి నుంచి షణ్ముఖ పీఠంలో షష్ఠి మహోత్సవాలు

- 27 వరకూ నిర్వహణ
- పోస్టర్ ఆవిష్కరించిన స్కంద స్వామి



ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న స్కంద స్వామి, ట్రస్టు సభ్యులు

రాజమహేంద్రవరం రూరల్: కొంతమూరులోని చక్ర సహిత వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ఆదివారం నుంచి ఈ నెల 27 వరకూ (11 రోజులు) సుబ్బారాయుడి షష్ఠి మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు షణ్ముఖ పీఠాధిపతి స్కంద స్వామి తెలిపారు. పీఠంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో షణ్ముఖ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడారు. సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా సోమవారం తెల్లవారుజామున 4 గంటల నుంచి సాయంత్రం 4 వరకూ గర్భాలయంలోని మూల విరాట్టుకు భక్తులు స్వయంగా క్షీరాభిషేకం చేసుకునే అవకాశం కల్పించామన్నారు. లోకశాంతి కోసం 20, 21, 22 తేదీల్లో శత్రు సంహార సుబ్రహ్మణ్య త్రిశతి హోమం నిర్వహిస్తున్నామన్నారు. 19న పుష్కరాల రేవులో వేలాయుధస్నానం, 23 ఉదయం కావడి ఉత్సవం, 24 ఉదయం 108 మంది దంపతులతో కల్యాణ మహోత్సవం, సాయంత్రం కూచిపూడి నృత్యం ప్రదర్శన, 25న దత్త హోమం, 26న అభిషేకాలు, అనంతరం స్వామికి అలంకార సేవ జరుగుతాయన్నారు. 27 ఉదయం స్వామికి అన్నాభిషేకం, మధ్యాహ్నం 12 గంటల నుంచి మహాన్నసమారాధన నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

సమ్మేటివ్ పరీక్షల టాపర్లతో సెల్ఫీ

కంబాలచెరువు: రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆదేశానుసారం సమ్మేటివ్– 1 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన టాపర్లతో సెల్ఫీ తీసుకునే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కంటిపూడి రామారావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పులుగుర్త దుర్గాప్రసాద్ శనివారం తెలిపారు. స్కూలులో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి పరీక్ష జవాబు పత్రాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల అభ్యసన సామర్థ్యాలను అవగాహన చేసుకునే వీలుంటుందన్నారు.

ప్రదర్శనలతో శాస్త్రవిజ్ఞానంపై ఆసక్తి



ప్రదర్శనను తిలకిస్తున్న ఉప విద్యాశాఖాధికారి నారాయణ తదితరులు

కంబాలచెరువు: విద్యార్థులకు శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని పెంచేందుకు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు దోహదపడతాయని రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఈవీబీఎన్ నారాయణ అన్నారు. స్థానిక ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందంజలో ఉందన్నారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. రాజమహేంద్రవరం అర్బన్ మండలంలోని ప్రభుత్వ, మునిసిపల్, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల నుంచి 30 ప్రాజెక్టులను ప్రదర్శించారు. అనంతరం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు వి.శ్రీధర్, కె.వెంకటేశ్వరరావు, ఎం.రాజీవ్, అర్బన్ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ బి.దిలీప్ కుమార్, అర్బన్ ఎంఈవో – 2 రమా రజని, పరస జగన్నాథరావు, ఏఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

కడియం: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం మండలం ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి లజపతిరాయ్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. టీచర్ల విభాగంలో కడియపులంక ఉమెన్ ట్రాఫికింగ్; విద్యార్థి, టీచర్ విభాగంలో జేగురుపాడు రోబో; టీచర్, ఇద్దరు విద్యార్థుల విభాగంలో కడియం మస్కిటో బిన్ ప్రథమ స్థానాల్లో నిలిచాయి. ఈ సందర్భంగా ఎంఈఓ నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ, సురేష్ పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా పాల శంకరం, భరద్వాజు, అనుసంధానకర్తగా గొల్లపల్లి సత్యనారాయణ వ్యవహరించారు.

జగనన్న పాలనపై అందరి హర్షం



ప్రజలకు అభివాదం చేస్తున్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనపై ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 50వ డివిజన్‌లో ఇన్‌చార్జి గుత్తుల మురళీధర్ ఆధ్వర్యంలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గడపలోనూ జగనన్న పాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. చౌడేశ్వరీ నగర్‌లో రూ.1.50 కోట్లతో రోడ్డు, డ్రైన్లను నిర్మించేందుకు పనులు ప్రారంభం కానున్నాయన్నారు. అలాగే స్థానికులు తెలిపిన సమస్యలపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని, మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మానే దొరబాబు, ఒకటో వార్డు ఇన్‌చార్జి ముప్పన ప్రభాకర్ చౌదరి పాల్గొన్నారు.

తుపాను బాధితులకు సాయం పంపిణీ

సీతానగరం: మిచాంగ్ తుపాను బాధితులను ప్రభుత్వ అన్ని రకాలుగా ఆదుకుంటోందని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. మునికూడలి సచివాలయంలో శనివారం 36 ముంపు బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు, పాక్షికంగా ఇళ్లు దెబ్బతిన్న ఇద్దరికి రూ.10 వేలు చొప్పున ప్రభుత్వ సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ తీసుకున్న ముందస్తు నిర్ణయాలతో తుపాను నష్టం తగ్గిందన్నారు. మునికూడలికి చెందిన 36 కుటుంబాలకు 25 కిలోల బియ్యం, కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్, ఉల్లిపాయలు, కూరగాయలు అందించారు. కార్యక్రమంలో పార్టీ కో కన్వీనర్ కరుటూరి శ్రీహరిబాబు, కవల కృష్ణమూర్తి, ఆకుల వీర వెంకట సత్యనారాయణ, తన్నీరు త్రిమూర్తులు, అంబటి రా జు, కొల్లి చిరంజీవి, గారపాటి నాగరాజు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

సీతానగరం: చినకొండేపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ ఆడిటర్ ఎ.సుధాకర్ పర్యవేక్షణలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రాజమహేంద్రవరం కో ఆపరేటివ్ బ్లడ్ డోనర్ వలంటరీ అసోషియేషన్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో 25 మంది రక్తదానం చేశారు. వారికి పీఏసీఎస్ చైర్‌పర్సన్ పోలినాటి రామచంద్రరావు, పర్సన్లు జంపన సూర్యనారాయణ రాజు, పుట్టాల వెంకటేశ్వర్లు, సీఈవో పేరిచర్ల సుబ్బరాజు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు పెదపాటి డాక్టర్ బాబు, బీసీసీబీ లీగల్ అడ్వైజర్ తోట రామారావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో రఘుదేవపురం పీఏసీఎస్ సీఈవో ములగాడ రామకృష్ణ పాల్గొన్నారు.

సినిమాలు



శ్యామల	:	యానిమల్
సూర్యమినీ	:	మంగళవారం
సూర్యప్యాలెస్	:	పిండం
స్వామి	:	హాయ్‌నాన్న
శివజ్యోతి	:	జోరుగా హుషారుగా
అనుశ్రీ	:	పిండం
రాజా	:	యానిమల్
అశోక	:	ఎక్స్‌ట్రాఆర్డినరీమేన్
ఊర్వశి	:	కోటబొమ్మాళిపిఎస్
రంభ	:	మంగళవారం
మేనక	:	తికమకతాండ, దళారి
అప్సర నామవరం	:	ఎక్స్‌ట్రా ఆర్డినరీమేన్,యానిమల్
వీఎస్ మహల్ ధవళేశ్వరం	:	హాయ్‌నాన్న
మురళీకృష్ణ కడియం	:	హాయ్‌నాన్న,యానిమల్
వెంకటసూర్య	:	పిండం, యానిమల్